



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
నవంబరు 4, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-




## రెండు దశల్లో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలు

న్యూఢిల్లీ, నవంబరు 3: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం ఖరారైంది. వచ్చే నెల 1, 5 తేదీల్లో 2 విడతల్లో పోలింగ్ జరుగుతుందని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ప్రకటించింది. వచ్చే నెల 8న ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు ప్రకటిస్తామని ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ వెల్లడించారు. గురువారమిక్కడ ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండే, ఇతర సీనియర్ అధికారులతో కలిసి పోలింగ్ వివరాలు తెలియజేశారు. రాష్ట్రంలో మొత్తం 182 స్థానాలున్నాయని.. వీటిలో మొదటివిడతలో 89 సీట్లకు ఎన్నికలు జరుగుతాయి. మిగతా 93 స్థానాలకు 5న పోలింగ్ జరుగుతుంది. డిసెంబరు 8న మరో రాష్ట్రం హిమాచల్‌ప్రదేశ్‌తో కలిపి గుజరాత్ ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటిస్తారు. తొలి విడత సీట్లకు 5న (శనివారం), రెండో విడతకు 10న నోటిఫికేషన్ జారీ అవుతుంది.

**పక్షపాతం లేనే లేదు..**

హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ గత నెల 14న ప్రకటించిన సంగతి తెలిసిందే. దానితోపాటే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తేదీలనూ ప్రకటించకపోవడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఈసీ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని ప్రధాని మోదీ గుజరాత్ పర్యటనలు, ప్రారంభోత్సవాలకు వీలుగానే ఎన్నికల తేదీలు ప్రకటించలేదని ఆరోపించాయి. ఈ ఆరోపణలను ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ గురువారం తోసిపుచ్చారు. నూరు శాతం నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నామని స్పష్టం చేశారు. ఎన్నికల తేదీల ఖరారుకు.. వాతావరణం, అసెంబ్లీ పదవీకాలం గడువు, ప్రవర్తనా నియమావళి ఎన్ని రోజులు అమల్లో ఉండాలి.. తదితర అంశాలను బేరీజు వేసి నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని చెప్పారు. 'గుజరాత్ అసెంబ్లీ పదవీకాలం వచ్చే ఏడాది ఫిబ్రవరి 18 వరకు ఉంది. అంటే ఇంకా చాలా సమయం ఉంది. ఇప్పుడు ఓట్ల లెక్కింపు తేదీ (డిసెంబరు 8)కి, అసెంబ్లీ పదవీకాలం పూర్తి కావడానికి నడుమ 72 రోజులు ఉంది. 110 రోజుల ముందే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం' అని తెలిపారు.

## ఇమ్రాన్‌పై హత్యాయత్నం!



పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై హత్యాయత్నం జరిగింది. పాక్‌లో ముందస్తు ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌తో ఇమ్రాన్(70) లాంగ్‌మార్చ్ నిర్వహిస్తున్నారు. షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని సంకీర్ణ సర్కారు గడువు వచ్చే ఏడాది ఆగస్టు వరకు ఉంది. కానీ, 60 రోజుల్లోగా దేశంలో ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్‌తో పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ గత నెల 28న (శుక్రవారం) లాంగ్‌మార్చ్ ప్రారంభించారు.



# మోదీ.. ఇది సరికాదు!

### కొనుగోళ్ల పర్వాన్ని, ఈ దాడిని ఆపండి.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని బతకనీయండి

### షా, మీ పేరు చెప్పి.. అరాచకం చేస్తున్నారు.. కొనుగోళ్ల బాధ్యులను జైల్లో పెట్టండి

### వీళ్లకు వేల కోట్లు ఇస్తున్నదెవరు? ముఠా నాయకుడెవరు?.. ఈ వివరాలన్నీ బయటకు రావాల్సిందే: కేసీఆర్

హైదరాబాద్ : "మోదీకి నా విజ్ఞప్తి. నేను మీ రాజకీయ సహవాసిని. మీరు ప్రధాన మంత్రి అయిన ఏడాదే నేను ఇక్కడ ముఖ్యమంత్రి అయ్యాను. ఎనిమిదేళ్లుగా మీతో కలిసి పని చేస్తున్నాను. నేను కూడా రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నాను. ఈ కొనుగోలు పర్వాన్ని ఆపండి. ఈ దాడిని నిలువరించండి. ప్రజాస్వామ్యాన్ని బతకనీయండి. ఈ దాడి సరికాదు" అని ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యానించారు. దేశానికి, మీకు ఈ కొనుగోలు పర్వం మంచిది కాదని, దేశ రాజకీయ చరిత్రలో మీ స్థానాన్ని పాడు చేసుకోవద్దని హితవు పలికారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై 'ఆ నలుగురు శాసనసభ్యులు' పైలట్ రోహిత్ రెడ్డి, గువ్వల బాలరాజు, రేగా కాంతారావు, హర్షవర్ధన్ రెడ్డితో కలిసి మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్ ముగిసిన తర్వాత ప్రగతి భవన్లో విలేకరులతో మాట్లాడారు. మరిన్ని వీడియోలను విడుదల చేశారు. నిందితులకు మూడు నాలుగు ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు ఉన్నాయంటూ వాటిని బయటపెట్టారు. దేశంలో ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను కూల్చడానికి బీజేపీ అనుసరిస్తున్న తీరును దునుమాడారు. మొత్తం ఆధారాలను హైకోర్టుకు సమర్పించామని, తాజాగా, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యూయూ లలిత్, సుప్రీం కోర్టులోని జడ్జిలందరికీబీ దేశవ్యాప్తంగా ఉన్న హైకోర్టుల్లోని ప్రధాన న్యాయమూర్తులకు, అన్ని రాష్ట్రాల డీజీపీలకు, సీబీఐ, ఈడీ, సీవీసీబీ అన్ని రాష్ట్రాల్లోని ప్రముఖ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు, దేశంలోని అన్ని పార్టీల అధ్యక్షులకు వీడియోలు, ఆడియోలు, హార్డ్ డిస్కులను పంపిస్తున్నామని వెల్లడించారు. దేశం ఎప్పుడు ప్రమాదంలో పడినా కాపాడింది న్యాయ వ్యవస్థేనని, ఇది అత్యంత హీనమైన నేరమని, రెండు చేతులు జోడించి న్యాయ వ్యవస్థను కోరుతున్నానని, ఈ దుర్మార్గంపై నిగ్గు తేల్చాలని విజ్ఞప్తి చేశారు. "దేశాన్ని రక్షించండి.. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించండి" అని కోరారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ దురాగతాలు కొనసాగడానికి వీల్లేదని, దీనిని సింగిల్ కేస్‌గా చూడవద్దని న్యాయ వ్యవస్థను కోరారు. ఇదే కొనసాగితే దేశంలో అరాచకత్వం, భరించరాని హింస చెలరేగుతుందని, భారత సమాజ ఉనికి ప్రశ్నార్థకమవుతుందని, అనారోగ్యకర పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. దేశంలోని ప్రతి వ్యక్తి ఈ దురాగతాలను, ఘాతుకాలను తెలుసుకోవాలనే పంపిస్తున్నామని వివరించారు. "ఈ దుర్మార్గాన్ని ముక్తకంఠంతో ఖండించకపోతే, అందరం పోతాం. నేను మంచిగా ఉన్నాను కదా అనుకుంటే ఎవరూ మిగలరు. క్రూరమైన, విశృంఖలంగా జరుగుతున్న దమనకాండను, రాజకీయ హననాన్ని అడ్డుకోకపోతే దేశ ఉనికి అంతర్జాతీయ స్థాయిలో పోతుంది. ఒకసారి దేశం దెబ్బతింటే వందేళ్లు వెనక్కి పోతాం" అని హెచ్చరించారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూలిస్తే అప్పట్లో పార్టీలకతీతంగా అందరం కొట్లాడామని, ఇంత భయంకరమైన కుట్ర, దగాను అంతా ఖండించాలని పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా స్పందించి ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని రక్షించాలని మేధావులు, బుద్ధిజీవులకు పిలుపునిచ్చారు. ఈ రాజకీయ కిరాతకాన్ని అరికట్టాలని, దీనిని ఉపేక్షించడం దేశ ఉనికికి మంచిది కాదని న్యాయమూర్తులకు విన్నవించానని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఈ సందర్భంగా, పశ్చిమ బెంగాల్ ఎన్నికల ప్రచారంలో 'దీదీ.. మీ పార్టీకి చెందిన 40 మంది ఎమ్మెల్యేలు నాతో టచ్‌లో ఉన్నారు' అని ప్రధాని మోదీ అంటున్న వీడియోను ప్రదర్శించారు. "బెంగాల్ వెళ్లి.. స్వయంగా ప్రధాన మంత్రి మాతో 40 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని అన్నారు. అలా చెప్పవచ్చునా? గతంలో ఎవరైనా ప్రధాన మంత్రి ఇలా చెప్పారా? తెలంగాణ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో ఏక్‌నాథ్ షిండేలను సృష్టిస్తామని అంటున్నారు. స్వయంగా హోం మంత్రి అమిత్ షా వచ్చి మునుగోడులో మాట్లాడుతూ నెల రోజుల్లో ప్రభుత్వాన్ని కూల్చేస్తామని అన్నారు. మాతో ఇంత మంది టచ్‌లో ఉన్నారని చెప్పడం ఏ అహంకారానికి నిదర్శనం. దీని వెనక ఉన్నవాళ్లు ఎవరు? వెనక ఏ బలాన్ని, ఏ మూకను చూసుకుని ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారు?" అంటూ ప్రధాని మోదీ, బీజేపీతోపాటు ఎమ్మెల్యేల కొనుగోలు నిందితుల తీరుపై ధ్వజమెత్తారు. సాక్షాత్తూ ప్రధాని ఇలా ఉంటే ఆయన కింద ఉండే నాయకులు ఎలా ఉంటారని నిలదీశారు. "మీరు ఇప్పటికి రెండుసార్లు ప్రధాన మంత్రి అయ్యారు. ఇంకా మీకేం కావాలి? మంచి పనులు చేయండి. మంచి పేరు తెచ్చుకోండి. చరిత్రలో మంచి స్థానం సంపాదించుకోండి. ఈ కొనుగోలు పర్వానికి బాధ్యత ఎవరిది? వాళ్లందరినీ జైల్లో పెట్టండి. ఇలా ప్రజాస్వామ్యాన్ని హత్య చేయిస్తూ ఉంటే, ప్రభుత్వాలను పడగొడుతూ ఉంటే.. అందరూ భయపడుతూ బతుకుతూ ఉంటే మీకేం వస్తుంది? దేశ, మీ శ్రేయస్సుకు ఇది మంచిది కాదు. చాలా బాధతో చెబుతున్నాను. మనమంతా వేల ఏళ్లు బతకడానికి రాలేదు. ఎంత శక్తిమంతుడైనా వందేళ్లకు మించి బతకడు. మీ, మీ హోం మంత్రి పేరు చెప్పి అరాచకం చేస్తున్నారు. ఎంతవరకూ ఇది కరెక్టు. వాళ్లను నిలువరించండి. ఒక్కసారి జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమాన్ని గుర్తుకు తెచ్చుకోండి. ఇప్పుడు మళ్లీ ఆ సమయం వచ్చింది. చేతులెత్తి నమస్కరిస్తున్నా. వీళ్లను నిలువరించండి. ఇటువంటి తప్పుడు పనులొద్దు" అని డిమాండ్ చేశారు. దేశంలోని సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను పడగొట్టడమే ధ్యేయంగా పెట్టుకున్నారని, ఇందుకు రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, వాటిని అరికట్టడానికి జయప్రకాశ్ నారాయణ్ వంటి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అరెస్టు



నర్సీపట్నం : మాజీ మంత్రి చింతకాయలు ఆయన్నపాత్రుడు, ఆయన తనయుడు రాజేష్ ను ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. అయ్యన్న ఇంటి ప్రహరీ కూల్చి వేసిన సంఘటనతో పాటు ఫోర్జరీ పత్రాలు సమర్పించి గోడ కట్టారనే ఆరోపణలపై వీరిద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. గురువారం తెల్లవారు జామున 4గం టలకే ఏలూరు, రాజమండ్రి, అమరావతి, విశాఖ ప్రాంతాల నుండి సీఐడీ పోలీసులు నర్సీపట్నంలోని అయ్యన్న ఇంటి వద్దకు భారీగా చేరుకున్నారు. అయ్యన్న పాత్రుడు, రాజేష్ లను విశాఖ సీఐడీ కార్యాల యానికి తరలించారు. పలు అంశాల విచారణ అనంతరం వారిని కోర్టులో హాజరు పరుస్తామని పోలీస లు చెబుతున్నారు. గురువారం పోలీసులు అయ్యన్న, రాజేష్ లను అదుపులోకి తీసుకున్నారని తెలియ గానే టీడీపీ నేతలు భారీ ఎత్తున నర్సీపట్నంలోని అయ్యన్న ఇంటి వద్దకు చేరుకున్నారు. వారి అరెస్ట్ అక్రమం అంటూ నినదించారు. తొలుత నోటీసులు అందజేసి ఆ తర్వాతే అరెస్ట్ చేశామని పోలీసులు చెబుతున్నారు. అయ్యన్నపై పలు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇదిలా ఉండగా అయ్యన్నపాత్రుడు అరెస్టును నిరశిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వచ్చం ధంగా బంద్ పాటించాలని పిలుపు నివ్వడంతో నర్సీపట్నంలో పలు దుకాణ యజమానులు తమ షాపులను స్వచ్ఛందంగా మూసివేశారు. పెట్రోల్ బంకులు సైతం మూసివేయడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ప్రైవేటు స్కూళ్లన్నీ బంద్కు మద్దతు ఇచ్చాయి. అలాగే అయ్యన్నపాత్రుడును వెంటనే విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిరసన తెలిపారు. ర్యాలీ నిర్వహించి అబీద్ సెంటర్లో బైటాయించి సీఎం డౌన్ డౌన్ అంటూ నిరనస తెలిపారు. దీంతో నిరసన చేపట్టిన టీడీపీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు.

## 12న రామగుండానికి మోదీ

### ఆర్‌ఎఫ్‌సీఎల్‌ను జాతికి అంకితం చేయనున్న ప్రధాని



కోల్‌సిటీ, నవంబరు 3: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 12న పెద్దపల్లి జిల్లా రామగుండంలో పర్యటించనున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన దక్షిణాదిలోనే అతిపెద్ద ఎరువుల కర్మాగారమైన రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్)ను ఆయన ఎన్‌టీపీసీ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో జాతికి అంకితం చేస్తారు. ఇక్కడే సత్తుపల్లి–కొత్తగూడెం రైల్వే లైన్‌ను అధికారికంగా ప్రారంభిస్తారు. తెలంగాణకు మంజూరైన మూడు నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా మోదీ రామగుండంలోనే శంకుస్థాపన చేయనున్నట్టు సమాచారం. కాగా, బొగ్గు రవాణాకు సంబంధించి సత్తుపల్లి–కొత్తగూడెం రైల్వే లైన్ నిర్మించారు. సింగరేణి, రైల్వే సంయుక్త భాగస్వామ్యంతో రూ. 927.94 కోట్ల వ్యయంతో 54 కిలోమీటర్ల రైల్వే లైన్‌ను నిర్మించారు. ఇందులో సింగరేణిల రూ.618 కోట్లు వెచ్చించగా, రైల్వే రూ.109 కోట్లు వెచ్చించింది. ఈ ప్రాజెక్టు పూర్తయి వినియోగంలోకి కూడా వచ్చింది. దీనిని ఇక్కడి నుంచే ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ తరుణంలో రైల్వే సీనియర్ డీఆర్ఎం గురువారం రామగుండంలో సమీక్షించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్షించేందుకు శుక్రవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది.


దీపావళి శుభాకాంక్షలతో...

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానిపై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

**వార్త మిర్రర్ న్యూస్ ఛానల్**

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ
919949222450

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్టు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 03 : మునుగోడులో ఎలక్షన్ సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నప్పటికి మునుగోడుకు సంబంధించినటువంటి నాయకులు కాకుండా బయట నుంచి వచ్చిన నాయకులు 1వ తేదీన సాయంత్రం వరకు మునుగోడు నియోజకవర్గన్నీ వదిలి వెళ్లాల్సిందిగా ఎలక్షన్ కోడ్ ఉందని సూచించినప్పటికీ కూడ టిఆర్ఎస్ ఎలక్షన్ కోడ్ ఉల్లంగించి తమ యొక్క 80 మంది ఎమ్మెల్యేలను మరియు ఎంపీలను మోహరించి అక్రమంగా డబ్బులు పంచుతూ ఎలక్షన్ కోడ్ ఉన్నా కూడా ప్రచారం చేస్తూ ఓటర్లని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ మల్కాజ్గిరి నుండి మునుగోడు కి బయలుదేరిన సందర్భంలో మల్కాజ్గిరిలో పోలీసులు బండి సంజయ్ ని అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. దీనిని నిరసిస్తూ బిజెపి మెట్ పల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ స్థానిక పాత బస్టాండ్ లో దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బొట్ల రమేష్ మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ గుండాలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి టిఆర్ఎస్ కు ఓటు వేయకపోతే అన్ని ప్రయోజనాలు రద్దు చేస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కొందరికి ఏమో డబ్బు ఆశ చూపి ఓట్లు బలవంతంగా వేయిస్తున్నారని ఆరోపించారు దీన్ని ఎలాగైనా అక్కడున్నటువంటి అధికారులు ఆపి తీరాలి అని చెప్పేసి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, జైఎన్ వెంకట్, పూదరి అరుణ ,ఐటిసెల్ తెలంగాణ జాయింట్ కన్వీనర్ మిట్టపెల్లి సాయి,చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ ,పార్లమెంటరీ కో కన్వీనర్ సదాశివ్, బీజేవైఎం



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్ ,శ్రీరాం శివ , ఆర్మూర్ రంజిత్ , యాదవ్,కుడుకల రఘు ,బొడ్ల నాగేష్, కలాలి రాజారెడ్డి ,తోకల సత్యనారాయణ, బత్తిని శంకర్ గౌడ్ ,మద్దెల లావణ్య మోర్తాడ్ దేవరాజం,పసునూరి ఆనంద్ ,మిట్టపల్లి శివ,యామ వినోద్,జెట్టి రూపేష్,శ్రీనివాస్, మొగిలిపాక రాజయ్య ,కుమార్ ,దివకొండ మనోజ్ ,అనిల్ గౌడ్ ,కోయల్కర్ రాజ్ కుమార్,బొడ్ల ఆనంద్,పిన్నంశెట్టి గంగాదర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## గంగుల కమలాకర్ అనుచరుల చేతివాటం
### స్థానిక నేతలకు తలనొప్పిగా మారింది

యాదాద్రి వార్త మిర్రర్ : హైదరాబాదులో నివసిస్తున్న నారాయణపూర్ ఓటర్లకు టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిల్గా పనిచేసిన ఇతర జిల్లాల నాయకులు స్థానిక నాయకులతో కలిసి ఓటర్లకు ఫోన్లు చేసి రవాణా ఖర్చులు తో 3,500 / అందజేస్తామని చెప్పి . ఎన్నికల నిబంధనల ప్రకారం వాళ్లు నియోజకవర్గాన్ని వదిలి వాళ్ళ సొంత ఊర్లకు పోయారు తీరా ఓటు వేయడానికి వచ్చిన జనం స్థానిక నాయకులను బలవంతంగా డబ్బులు అడుగుతున్నారు స్థానిక నాయకులకు తలనొప్పిగా మారింది నా బూతులో 20 మందికి డబ్బులు అందలేదని నన్ను ఇబ్బంది పెడుతున్నారని పేరే రమేష్ టిఆర్ఎస్ నాయకుడు నాకు చావు తప్ప వేరే మార్గం లేదని ఏడుస్తూ బాధపడుతున్నారు

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన అజ్జు



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 03: కోరుట్ల పట్టణానికి చెందిన నిండు గర్భిణీ స్త్రీ కి రక్తం అవసరం ఏర్పడగా వెంటనే కుటుంబ సభ్యులు కట్లకుంట గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి %డ% పి.ఎం.పి అబ్దుల్ మజీద్ ను సంప్రదించడం జరిగింది. వెంటనే స్పందించిన మజీద్. విషయాన్ని అదే గ్రామానికి చెందిన అజ్జుకు తెలపడం జరిగింది.వెంటనే ఇద్దరు కలిసి జగిత్యాల లో భారతి బ్లడ్ బ్యాంకులో కు వెళ్లి అజ్జు రక్తదానం చేయడం జరిగింది.అత్యాసర సమయంలో స్పందించిన రక్తదానం చేసేటందుకు ప్రోత్సహించిన ఆర్ఎంపి & పి.ఎం.పి. వైద్యులు అబ్దుల్ మజీద్ , గర్భిణీ స్త్రీ కి రక్తదానం చేసిన అజ్జు ను చేసిన పేషెంట్ కుటుంబ సభ్యులు అలాగే గ్రామ ప్రజలు అభినందించారు

## ప్రపంచ దేశాల తలరాతలను మార్చిన మహనీయుడికి పాలాభిషేకం
### అంబేద్కర్ విగ్రహం పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం
### వగ్గు మహేష్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు
### ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లేపోగు మల్లేష్

అమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 3 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీలో జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన అంబేద్కర్ విగ్రహం ధ్వంసంపై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసనగా ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వగ్గు మహేష్ ఆధ్వర్యంలో మహనీయుని విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి నిరసన తెలుపుతూ ఆమనగల్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ అయిన శ్రీనివాస్ గౌడ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది అలాగే భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు మరలా జరిగితే ఊరుకునేది లేదని రాబోయే తీవ్ర పరిణామాలకు మీ కులా అహంకారానికి చరమగీతం పాడే రోజులు వస్తాయని వారు తెలిపారు అలాగే ప్రభుత్వం వెంటనే వాడిపై కఠిన చర్యలు తీసుకోవాలని మనవి ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎనుముల రమేష్



ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి మల్లేష్ ప్రచార కార్యదర్శి హఫీజ్ మరియు యువజన నాయకులు నరేందర్ లండన్ చిన్న జంగయ్య రంజిత్ రమేష్, కోమ్ము ప్రసాద్, రాజు జగన్ ,ఎన్ ఎన్ ఆర్,సురేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## అహ్లాదకరమైన వాతావరణంలో వుండి విజ్ఞానాన్ని పంచే విధంగా నూతన గ్రంథాలయాల నిర్మాణం.కప్పాటి పాండురంగారెడ్డి



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 03 : గ్రంథాలయ నూతన భవనాల నిర్మాణం గురించి స్థల కేటాయింపు గురించి గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ మరియు స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జిల్లాలోని శేరి లింగంపల్లి, తారా నగర్ లో గ్రంథాలయ స్వంత భవనాలు లేక మరియు కందుకూరు డివిజన్ లో గ్రంథాలయం అనుకూలంగా లేకపోవడంతో పాఠకులకు గ్రంథాలయ సేవలు అందించలేక పోతున్నాం. నూతన భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలన్నా స్వంత స్థలాలు లేక ఇబ్బంది కరంగావుంది అని పాండురంగా రెడ్డి అన్నారు. గ్రంథాలయ సేవలు ప్రజలకు చేరువ చేయాలన్న మరియు శిథిలావస్థలో వున్న పురాతన గ్రంథాలయ భవనాలు అందులో ఇరుకైన గదులు వుండి అపరిశుభ్ర పరిసరాలలో వుండి పాఠకులకు అసౌకర్యంగా వుండి అనుకూలంగా లేక మరియు అద్దె భవనాలలో కొనసాగుతున్న వాటిని పాఠకులకు అనుకూలంగా వుండి అహ్లాదకరమైన వాతావరణం వుండి విజ్ఞానాన్ని పంచే పుస్తకాలు పాఠకులను ఆకర్షించేలా, చదువుకునేందుకు ప్రేరణ కలిగించేలా పోటి పరిరక్షలలో విజేతలుగా నిలుపేందకు దోహద పడేలా నూతన గ్రంథాలయాల నిర్మించాలన్న కెసిఆర్,కెటిఆర్ ఆలోచనలకు అనుగుణంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారి సహకారంతో శాసన సభ్యులు అరికెపూడి గాంధీ కోరిక మేరకు శేరి లింగంపల్లి, తారా నగర్ మరియు కందుకూరులో జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులతో నూతన భవనాలు నిర్మించుటకు అనుకూలమైన ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇందుకు కలెక్టర్ అమోయ్ కుమార్ గారు సానుకూలంగా స్పందించి సంభందిత తహసీల్దార్లను స్థల పరిశీలన చేయుటకు ఆదేశించారని కప్పాటి పాండు రంగారెడ్డి తెలిపారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టర్ కార్యాలయం వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి మరియు నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ భవనంలో మినీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారని పాండురంగారెడ్డి తెలిపారు.జిల్లా కలెక్టర్ స్థలాలు కేటాయించిన తర్వాత అన్ని వసతులతో నూతన హంగులతో మరియు అధునాతన భవనాలు నిర్మిస్తామని పాండురంగా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి యం. మనోజ్ కుమార్ సిబ్బంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం



### టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ నవంబర్ 03 వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయమని టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ....వంట గ్యాసు ధరను పెంచిన కేంద్ర సర్కారుకు ఓటు ద్వారా సరైన బుద్ధి చెప్పాలని రామన్న ఇచ్చిన పిలుపుకు నిబద్ధతగా ఆచరించి చూపిన మునుగోడు ఆడబిడ్డలు అని ఆయన తెలిపారు.దాదాపు 40 రోజుల పాటు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మునుగోడు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కారు గుర్తుకు ఓటు వేసిన ప్రజలకు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## ఐ ఎల్ ఆర్ ను ప్రారంభించిన సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి

మొగుళ్ళపల్లి: వార్త మిర్రర్ : పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యాలయం నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామంలోని పశు వైద్య ఉపకేంద్రమునకు కేటాయించబడిన ఐస్ లైనుడు రిఫ్రిజిరేటర్ ఐ ఎల్ ఆర్ ను స్థానిక సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ఐ ఎల్ ఆర్ రిఫ్రిజిరేటర్ అందుబాటులోకి రావడం వలన పశువులకు వేసే వ్యాక్సిన్లు, మందులకు జిల్లా కేంద్రమునకు వెళ్లకుండా రైతులకు సులభతరం అయిందని తెలిపారు. ఐస్ లైనుడు రిఫ్రిజిరేటర్ ను వేములపల్లి పశువైద్య ఉపకేంద్రంనకు కేటాయించిన జిల్లా పశు వైద్యాధికారి సదానందం, సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీదేవిలకు సర్పంచ్ బెల్లంకొండ మాధవి శ్యాంసుందర్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్, మరియు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేష్, జీవిఓ రాజన్న, శ్రీనివాస్, రైతులు రామచంద్రారెడ్డి, బుచ్చి నరసింహారెడ్డి, సమ్మిరెడ్డి, రహీం, గట్టు స్వామి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారిచే రాగి జావా పంపిణీ

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 03 : కోరుట్ల పట్టణంలో సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారిచే అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు ఉదయం పూట న్యూట్రిషన్ డ్రింక్ పౌష్టిక పానీయము రాగి జావా సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారు స్పాన్సర్ చేయబడినది. ఇట్టి పౌష్టికాహారము పాఠశాలలోని విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం తీసుకోకుండా పాఠశాలకు వచ్చేవారికి చక్కటి ఆహారం మరియు బలవర్ధకమైన పౌష్టికాహారము శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ వారు కోరుట్ల మండలంలో కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ పాఠశాల యందు న్యూట్రిషన్ డ్రింక్ పంపిణీ చేయించడం చాలా గొప్ప విషయం బీద విద్యార్థులకు ఇది చాలా ఉపయోగపడుతుంది ఉదయం పూట పౌష్టికాహారం అందించడం ద్వారా విద్యార్థులలో జ్ఞాపకశక్తి అభివృద్ధి ఏకాగ్రతతో చదువు పట్ల శ్రద్ధ పెరుగుతుందని ఈ కార్యక్రమం విద్యార్థుల మానసిక శారీరక అభివృద్ధికి దోహదపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్ల గట్ట గంగాధర్ తెలియజేశారు పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చిట్యాల కరుణాకర్ జగిత్యాల జిల్లా శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ నిర్వాహకులైన కూతురు శ్రీకాంత్ కి ధన్యవాదాలు తెలియజేశారు మరియు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు



## దేశ నాయకుణ్ణి కలిసిన యువ నాయకుడు

భూపాలపల్లి : వార్త మిర్రర్ : తెలంగాణ లో జరుగుతున్న భారత్ జోడో యాత్ర కు మద్దతుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ ..నాడు భారత్ దేశ స్వాతంత్రం కోసం గాంధీ పాదయాత్ర చేస్తే నేడు గాంధీ కుటుంబ ఆశయాల సారథి గా భారత దేశాన్ని మతం,కులం,ప్రాంతం పేరుతో ప్రజలను విడగొట్టి రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తున్న బిజెపి నుంచి భారత్ మత ను రక్షించడానికి పాదయాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ గారిని కలవడం ,వారి అడుగుల్లో అడుగు వేసి నడవడం పుర్వ్హ జన్మ సుకృతం గా భావిస్తున్నానని శ్రీకాంత్ తెలిపారు.



## కడ్తాల్ వార్డు సభ్యులు మల్లయ్యను పరామర్శించిన జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్
### ఆర్థిక సహాయం అందించిన జర్పుల రాధాకృష్ణ చారిట్రబుల్ ట్రస్ట్

కడ్తల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 3 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన వార్డు సభ్యుడు మల్లయ్య మాతృమూర్తి పెంటమ్మ ఇటీవల అనారోగ్యంతో పరమపదించారు ఈరోజు గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మల్లయ్యను పరామర్శించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి సర్పంచ్ లక్ష్మి నర్సింహారెడ్డి ఎంపిటిసి లచ్చిరాం నాయక్ వార్డు సభ్యులు బిక్షపతి రామచంద్రయ్య రైతు సమితి అధ్యక్షులు నరసింహ నాయకులు అంజి యాదయ్య శ్రీను రాజు జగన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పార్క్ స్టేడియం ల వద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలి



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 03 : మెట్ పల్లి లో ఉన్నడివిజన్ కేంద్రం లోని అంబేద్కర్ పార్క్, స్టేడియం ల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని దళిత విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బిట్లుగు కార్తీక్ గురువారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డివిజన్ కేంద్రానికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి కాకుండా ఆయా జిల్లాల నుండి నిత్యం ఏదో ఒక పని నిమిత్తం ప్రజలు వస్తారని డివిజన్ కేంద్రం లో ఉన్న స్టేడియం, పార్క్ లకు సూచిక బోర్డు లు లేకపోవడం తో అవి ఎక్కడ ఉన్నాయో తెలియక అయోమయానికి గురవుతున్నారని. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరుతో ఉన్న స్టేడియం, పార్కులకు సూచిక బోర్డు లు ఏర్పాటు చేయకుండా అవమానిస్తున్నారని అధికారులు స్పందించి సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకొని టిఆర్ఎస్ గెలుపుకు కృషిచేసిన అందరికీ ధన్యవాదములు

### సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపురం మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకుని మునుగోడు అభివృద్ధిని ఆకాంక్షించిన ప్రతి ఒక్కరికి టిఆర్ఎస్ గెలుపుకు సహకరించిన ఓటర్ మహాశయులకు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన సింగిల్ విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి.



## స్థానికేతరులు గ్రామాల్లో ఎవరూ లేరు బిజెపి చేసేది అసత్య ప్రచారం: మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ : ప్రజల అవసరాల నిమిత్తం పోలింగ్ ఏర్పాట్లు ఘనంగా జరిపారని ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును నియోగించుకుంటున్నారని సంతోషం వ్యక్తం చేశారు మునుగోడు నియోజకవర్గంలో స్థానికేతరులు ఉన్నారని ఆరోపిస్తున్న బిజెపి అసత్య ప్రచారమని చెప్పారు



## నారాయణపూర్ మండల కేంద్రంలో ప్రశాంతంగా పోలింగ్.

యాదాద్రి వార్త మిర్రర్ : నారాయణపూర్ మండల కేంద్రంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు నగరంలో నివసించే ప్రముఖులు భారతీయం చైర్మన్ డాక్టర్ రమేష్ సాగర్. పాత్రికేయులు బద్దుల మల్లేష్ యాదవ్ గణేష్ సాగర్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాసాల ఈశ్వర్ సాగర్ నర్సింగ్ సాగర్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు పోలింగ్ ప్రశాంతంగా జరగడం అందరూ సంతోషంగా భావించారు



## సంక్షేమ పథకాల ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించారు భారీ మెజార్టీతో టిఆర్ఎస్ గెలుపు

### జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీలా మెట్ల శ్రీహరి

యాదాద్రి వార్త మిర్రర్ : సంక్షేమ పథకాలను అందజేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మునుగోడు ప్రజలు కోరుకున్నారని టీఆర్ఎస్ కి అత్యంత మెజార్టీతో గెలుపు ఖాయమని అన్నారు శ్రీహరి. ఓటింగ్ శాతం భారీగా పెరగడంతో ప్రజలు టిఆర్ఎస్ కు మద్దతు పలికారని అర్థమవుతుందని అన్నారు టిఆర్ఎస్ గెలుపుతో మునుగోడు నియోజకవర్గం భారీగా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు

## కోరుట్ల నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు చేయాలి



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 03 : కోరుట్ల నియోజకవర్గంలోని గత పది రోజులుగా వరి కోతలు కోసిన రైతులు దాన్యం కుప్పలు పోసుకొని ఇబ్బంది పడుతున్నారని యువరైతు కాశిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని అలాగే హమాలిల కొరత లేకుండా చూడాలని ప్రతి సెంటర్ లో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎంకేఆర్ డిగ్రీ కళాశాలను సందర్శించిన నాక్ బృందం



దేవరకొండ నవంబర్ 03 వార్త మిర్రర్ : కళాశాల అభివృద్ధి, అధ్యాపకుల విద్యా బోధన, అన్ని డిపార్ట్ మెంట్లలోని పనితీరు, విద్యార్థినీవిద్యార్థుల విద్య పరిణామాలపై కళాశాలకు అందుతున్న నిధులు, అధ్యయనం చేయడానికి నాక్ బృందం (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్) చైర్ పర్సన్ డాక్టర్ రజినిష్ శర్మ, కో–ఆర్డినేటర్, మెంబర్ డాక్టర్ ఆశాజ్యోతి కలకనూరి, డాక్టర్ అక్రుబ సైకియా, బృందం సభ్యులు గురువారం మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రామరాజుతో కలిసి వారు కళాశాలలోని రెండు రోజుల పర్యటన గాను కళాశాల అధ్యాపకుల పనితీరు, బోధన పరికరాలపై మరియు పరిశుభ్రత, పచ్చదనం, క్రీడలు, ఎన్ సి సి కాండేట్ల క్రమశిక్షణను అధ్యయనం చేస్తూ ప్రభుత్వం నుండి అందిన నిధులు వినియోగం తదితర అంశాల పట్ల కులంకుశలంగా కళాశాల మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల “బి” గ్రేడ్ లో ఉందని, తమ బృందం అధ్యయనం అనంతరము ఇక్కడి స్థితిగతులను నాక్ బృందం అధ్యయనము చేసి కళాశాలకు ఏ గ్రేడ్ ఇవ్వాలనో కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ బృందం ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఎంపిక చేయబడిన డిగ్రీ కళాశాలలో భాగంగా దేవరకొండ మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యయనానికి వచ్చినట్లు వారు తెలిపారు. పరిశీలనలో ల్యాబ్స్, లైబ్రరీ, టాయిలెట్స్, మరియు కళాశాల పరిసరాలు, వాల్ పెయింట్స్, గ్రీనరీ, పచ్చదనం, చెట్ల పెంపకంపై ప్రత్యేకంగా పరిశీలించినట్లు వారు తెలిపారు. అంతేకాకుండా రెండవరోజు శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, ఎన్ సీ సీ కాండేంట్ల పనితీరు, డ్యాన్స్, పాటలు, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రత, వాటిపై అధ్యయనం చేయనున్నట్లు వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ బోధనతోపాటు అన్ని రంగాల్లో నిష్ణాతులను చేయడానికి కళాశాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్ర నాక్ బృందానికి పూర్తిగా సహకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శారదా దేవి, ఐక్యూ ఏసీ కో–ఆర్డినేటర్ బి. రాఘవేంద్ర, ఎన్ సీసీ అధికారి బాలా, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ గీత, శివ కృష్ణ, కళాశాల సీ పీ డీ సీ మెంబర్ పగిడిమర్రి రఘురాములు, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు గాజుల రాజేష్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థినీవిద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కోరుట్ల పట్టణ ఆధ్వర్యంలో ధర్నా



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 03 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లో జిల్లా బిజెపికార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్, మండల అధ్యక్షులు పంచరీ విజయ్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి మంత్రులు,స్థానికేతర ఎమ్మెల్యేలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మునుగోడులోనే వుండి ప్రజలను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురి చేస్తున్న పోలీసులు వారిని అరెస్ట్ చేయకుండ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,ఎంపీ బండి సంజయ్ కుమార్ ని అక్రమంగా అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని అలాగే కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అనుచరులు పుట్టపాక గ్రామంలో డబ్బులు పంచుతూ దొరకడం సిగ్గుచెటు అని దానికి బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పీసరి నర్సయ్య, రాచామడుగు శ్రీనివాస్ రావు, చిరుమల్ల ధనుంజయ పోతు గంటి వేణు,దాసరి రాజశేఖర్ మోలుమూరి రాజ్ మురళి,బండారి వెంకటి,కౌన్సిలర్లు, మాడవేణి నరేష్, పెండెం గణేష్,ఈశ్వర్ నగర్ సర్పంచ్ తుక్కారం,బింగి వెంకటేష్,సంకు నరేందర్,గిన్నెల, సోరుపాక రమేష్,అశోక్,ఆకుల రంజిత్, ఎం ఎ అక్మాల్,దుర్గ ప్రసాద్,చాంద్ ఫాష,గుద్దేటి రాజేందర్, కలాల సాయి చందు,గోపాల్,అన్నెల సురేష్, తుక్కరెడ్డి, పల్లె రాజు,బీజేవైఎం చెట్లపెల్లి సాగర్, గోనెల రాజశేఖర్, వెంకటరెడ్డి రాజు, ఉరుమాళ్ళ నరేష్, కంటం శ్రీనివాస్, దమ్మ సంతోష్,అక్కెనపల్లి ఆకాష్,ముకేశ్ వెంకటసాయి,ఐటీ సెల్ రుద్ర విగ్నేష్,అడమానపల్లి సాయి,మర్రిపెల్లి నవీన్,కంటం రమణ, లవన్ కుమార్, నరేష్ సురేష్, రాకేష్, వెంకటేష్, మొదలగు బీజేపీ, బీజేవైఎం,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బానావత్ శారద మృతి చాలా బాధాకరం కేతావత్ భీల్యా నాయక్



నేరేడు గోమ్మా నవంబర్ 03 వార్త మిర్రర్ దేవరకొండ నియోజకవర్గం నేరెడుగోమ్మ మండలంలో జోడుబావి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బానావత్ సక్రు నాయక్ సతిమణి శారద మృతదేహాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించిన కేతావత్ భీల్యా నాయక్.... అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి బాలు నాయక్, సర్పంచ్ గణేష్, ఎంపీటీసీ సభ్యులు రమేష్, కాంగ్రెస్ నాయకులు బోజ్య నాయక్, కాంట్రాక్టర్ రమేష్ నాయక్,హరి నాయక్ మెతిరాం రమెష్,జీవన్ జైపాల్ నాయక్ నివాళులర్పించారు..



## కేస్లి తండాలో సీసీ రోడ్ల పనులు ప్రారంభం

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 3 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం కేశ్లీ తండాలో ఐక్యత ఫౌండేషన్ అభివృధి పనులకు సంబంధించిన మెటీరియల్ సిద్ధం కేశ్లీ తండాఅభివృద్ధికి అన్నివిధాలుగా సహకరించి అభివృద్ధి పరిచేందుకు తన శాయశక్తులా సహకరిస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గత నెలలో పర్యాటించి గ్రామస్తుల కోరిక హామీ ఇవ్వడం జరిగింది హామీ మేరకు అభివృద్ధి పనులలో భాగంగా తాండాలో సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ రావడం జరిగింది పనులను వెంటనే ప్రారంభించడానికి కృషిచేస్తున్నామని ఐక్యత లిఫౌండేషన్ సభ్యులు తెలిపారు

## టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ధన్యవాదాలు



రంగారెడ్డి హస్తినాపురం వార్త మిర్రర్ నవంబర్ 03 : మునుగోడు ఉప ఎన్నికల కోసం గత నెల రోజులుగా పార్టీ తరపున శ్రమించిన ప్రతి ఒక్క నాయకునికి, కార్యకర్తలకి, పార్టీ శ్రేణులు అందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. పార్టీ ఆదేశాల మేరకు తమ తమ ప్రాంతాల నుంచి వచ్చి మరీ మునుగోడులో స్థానికంగా ఉంటూ తెరాస సుపరిపాలనను అక్కడి ప్రజలకు వివరించి పార్టీ గెలుపు కోసం పనిచేసిన ఇన్చార్జీలకి, వారితో వచ్చిన కార్యకర్తలకి నాయకులకి ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సహకారం అందించిన సోషల్ మీడియాలి వారియర్లకు సైతం పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు



నారాయణపూర్ స్వగ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ దంపతులు నారాయణపూర్ సర్పంచ్ సికీలా మెట్ల శ్రీహరి





## శ్రీ భక్త మార్కండేయ దేవాలయా అభివృద్ధికి 10.00.000.రూపాయలు

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 3 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ పట్టణంలోని పద్మశాలి సంఘం నాయకుల ఆహ్వానం మేరకు శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయాన్ని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు దేవాలయ ఆవరణలో కమిటీ హాల్ నిర్మాణానికి 10 లక్షల రూ. లు తన వంతు సహకారంగా హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రెడ్డి గారు మాట్లాడుతూ దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు పూర్వపు సాంప్రదాయాలను, సంస్కారాలను సన్మార్గాలను నడిపించడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎంగలి బాలకృష్ణయ్య ,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దుర్గయ్య , మహిళా అధ్యక్షురాలు అప్పం అలివేలు యువజన అధ్యక్షులు మామిడి చెట్టి రవి, పద్మశాలి సంఘం పెద్దలు గుర్రం భద్రయ్య,పద్మశాలి సంఘం నాయకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, ఫౌండేషన్ సభ్యులు గన్నోజు సత్యం, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పట్టు పరిశ్రమపై రైతులు దృష్టి పెట్టాలి

**అధునాతన పద్ధతుల్లో పంటలను సాగు చేయాలి**

**అధిక లాభాల స్వయం ఉపాధి దిశగా రైతులు అడుగులు వేయాలి**

**తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్**




రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమక శాఖ రంగారెడ్డి జిల్లా పట్టు రైతులకు అవగాహన సదస్సు మరియు రైతు నైపుణ్యత అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని ఆరంభించిన జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు ఆయన మాట్లాడుతూ పట్టు పరిశ్రమను ప్రారంభించి దాల్చిన నూతన రైతులు మరియు పారిశ్రామిక పెట్టుబడి లేని ఆర్థిక సోమత లేని రైతులు ఎవరైనా ముందుకు వస్తే వారిని అన్ని విధాలుగా తోడుండి వారికి బ్యాంకు లోన్లు ఇప్పిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది అదేవిధంగా జడ్పీ నిధుల నుంచి గట్టిపలపల్లి గ్రామానికి దాదాపు 18 లక్షల రూపాయలు, అండర్ డ్రైనేజ్ మరియు సిసి రోడ్లకు ఇవ్వడం జరిగింది ఇంకా గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు జెడ్పి విధుల నుండి ఈయడానికి కృషి చేస్తున్నారు అదేవిధంగా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇళ్ల నిర్మాణం నిర్మాణం చేస్తానని వారు అన్నారు అధికారులు డాక్టర్ శాస్త్రవేత్త ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు వారి మాట్లాడుతూ రైతులు కట్టు పరిశ్రమ నెలకొల్పు దానికి రైతులు ముందుకు వచ్చి మేము అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ డాక్టర్ సునంద రెడ్డి డాక్టర్ సుధాకర్ రెడ్డి అధికారి, జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, గ్రామ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సూపర్ శీను మాజీ సర్పంచ్ జంగమ్మ మైసయ్య డేవిడ్ రాములు కోళ్ల రమేష్ అశోక్ గౌడ్ సర్పంచ్ సంగం మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ తలకొండపల్లి సర్పంచ్ లలిత జ్యోతి లక్ష్మారెడ్డి పాపిరెడ్డి సింగల్ లో డైరెక్టర్లు సర్పంచులు వార్డు మెంబర్లు గ్రామ రైతులు పెద్దలు యువకులు నాయకులు నాయకులు పాల్గొనడం జరిగింది

# కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాలను తండాలను అభివృద్ధి చేస్తానని ఐక్యత ఫౌండేషన్

**చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 3 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల పరిధిలోని మర్రిగుంత తాండా గ్రామపంచాయతీలో విస్తృతంగా పర్యటించిన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి అపూర్వ ఘనస్వాగతం పలికిన ప్రజలు కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం ప్రతి తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచుత ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెల్దండ మండల పరిధిలోని మరి గుంత తండాలో గురువారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు సర్పంచ్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో రాఘవేందర్ రెడ్డి ఒక్కొక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకొనరు గ్రామంలోని సమస్యలను సర్పంచ్ శ్రీనునాయక్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకుపోయారు ఈ సందర్బంగా ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మర్రిగుంత తండా గ్రామ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు మరి గుంత తండా గ్రామపంచాయతీఅభివృద్ధితో పాటు పాఠశాల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని మైసమ్మ పలుగు తండాలో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి కొత్త తాండా చిన్న తండాలలో ముత్యాలమ్మ దేవాలయం గాజులోని బావి తాండా రహదారికి మరమ్మత్తులు నెమలిగుండు తండాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి సురేష్ రెడ్డి లక్ష్మణ్ నాయక్ ఫుల్ సి0గ్ నారాయణ నాయక్ రాజుయాదవ్ ఫౌండేషన్ సభ్యులు రమేశ్ నాయక్ కొండల చంద్రశేఖర్ రాహుల్ తో పాటు తదితరులు ఉన్నారు



## నిషేధిత ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్న మున్సిపల్ అధికారులు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 03 : కోరుట్ల పట్టణంలో ఉన్న కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్ లు మరియు ఇతర షాపులను మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి వారి వద్దనున్న ప్లాస్టిక్ ను స్వాదీనం చేసుకొని జరిమానాలు విధించడం జరిగింది. అంతేకాకుండా బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 3 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామంలో ఎరుకలి పెంటయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, ఈ కార్యక్రమంలో తోటపల్లి గ్రామస్తులు మట్ట శ్రీను, ఇబ్రహీం, వెంకటేష్, ఏజస్, విష్ణు, పర్వతాలు, బందిగయ్య, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్, హసన్ , షఫీ బాబా, శేఖర్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు



## జోడోయాత్రలో మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్‌రెడ్డితో గుజ్జుల మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**ఆమనగల్ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు**

వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 3 : సంగారెడ్డి జోడో యాత్రలో భాగంగా వంశన్నతో మండల అధ్యక్షులు అమంగల్ మండ్లి రాములు, వెల్దండ మోతిలాల్ నాయక్, తలకొండపల్లి గుజ్జుల మహేష్





## జోడో యాత్ర జోష్... కాంగ్రెస్ నేతలు ఫుల్ ఖుష్

**నేడు యాత్రకు విరామం.. 7న తెలంగాణలో ముగింపు**

(వార్త మిర్రర్ ప్రతినిధి ) : తెలంగాణలో భారత్ జోడో యాత్ర పార్టీ నేతల్లో ఉత్సాహం నింపుతున్నది. రాష్ట్రంలో 16రోజుల యాత్రలో భాగంగా రాహుల్ అన్నివర్గాల సమస్యలను వింటున్నారు. సంస్కృతి, కళా ప్రదర్శనల్లోనూ భాగస్వాములవుతున్నారు. ఆటపాటల్లోనూ పాల్గొంటున్నారు. చిన్నా పెద్దా అంద రిలోనూ జోష్ నింపుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైనా విమర్శలు ఎక్కుపెడు తున్నారు. ఇప్పటివరకు మిగతా రాష్ట్రాల్లో కొనసాగిన దానికంటే, తెలంగాణలోనే ' యాత్ర స్పీడ్ మీదున్నది. రుద్రరం నుండి సంగారెడ్డి మీదుగా శివం పేట వరకు సాగిన రాహుల్ గాంధీ భారత్ జొడో యాత్ర లో దాదాపు 20 కిలోమీటర్లు పాదయాత్ర బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ లీడర్ నవారు మల్లారెడ్డి పాల్గొన్నారు.



## సర్వారం మాజీ సర్పంచ్ సాముల వెంకటరెడ్డి, కోటిరెడ్డి లకు మాతృ యోగం

హుజూర్ నగర్ నవంబర్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి : గరిడేపల్లి మండలం సర్వారం మాజీ సర్పంచ్ సాముల వెంకటరెడ్డి, కోటిరెడ్డి ల మాతృమూర్తి సాముల జానమ్మ గురువారం వృద్ధాప్యం తో మరణించిగా విషయం తెలుసుకున్న కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి జానమ్మ స్వగ్రామం సర్వారం లో ఆమె పార్థివ దేహానికి కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గరిడేపల్లి మండల అధ్యక్షుడు అంజిన్ రెడ్డి, ఎంపీటీసీ బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కర్ణాటి సత్యనారాయణ రెడ్డి, సోము రెడ్డి రామి రెడ్డి కటికం రమే ష్ దొంత గాని మట్టపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు



## భక్తులకు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లపై సందర్శన: డిఎస్పి రాములు

రేగొండ : వార్త మిర్రర్ : బుగులోని జాతర సందర్భంగా జాతర ప్రదేశాన్ని సందర్శించిన భూపాలపల్లి డిఎస్పి రాములు చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి వెంకట్ అనంతరం డిఎస్పి రాములు మాట్లాడుతూ జాతర సమయంలో బందోబస్తు ఏర్పాట్లుపై మరియు ప్రజలకు ఇబ్బంది అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకై ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయి సమీక్షించడానికి గురువారం రోజున భూపాలపల్లి డిఎస్పి మరియు చిట్యాల సిఐ పులి వెంకట్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి గుట్టపైకి ఎక్కి గుట్ట పైన గల బుగులోని వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆలయ సిబ్బంది, జాతర చైర్మన్ కడారి జనార్ధన్, గ్రామ సర్పంచ్ కట్ల రాణి- మధుసూదన్ రెడ్డి పాలకవర్గ సభ్యులతో గ్రామ పెద్దలతో జాతర విషయాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది...

## మునుగోడులో కాంగ్రెస్ విజయం ఖాయం

**సంస్తాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ నేత మునుగాల రమణారెడ్డి**



మునుగోడు ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి విజయం సాధించడం ఖాయమని సంస్తాన్ నారాయణపురం మండల కాంగ్రెస్ నేత మునుగాల రమణారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. స్వగ్రామం మహ్మదాబాద్ బూత్ లో రమణారెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు



## నిందితుని కఠినంగా శిక్షించండి

**అంబేద్కర్ సంఘం నాయకులు వస్పుల కృష్ణయ్య**

వార్త మిర్రర్ జడ్చర్ల : మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వస్పుల కృష్ణయ్య ఆధ్వర్యంలో గద్వాల జిల్లా దారూర్ మండల రేవులపల్లి గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన కూర రఘురెడ్డికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ కుదరని పక్షంలో కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ సంఘము సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వస్పుల కృష్ణయ్య మాట్లాడుతూ భారతదేశంలో కులమతాలకతీతంగా యావత్ ప్రపంచానికే ఆదర్శంగా గొప్ప రాజ్యాంగాన్ని అందించిన దార్శనికుడు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని కూర రఘు రెడ్డి ధ్వంసం చేయడం అంటే యావత్ భారతదేశ ప్రజల ఆత్మ గౌరవాన్ని కించపరిచిన దినంగా పేర్కొంటూ బ్లాక్ డే గా ప్రకటించారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన కానీ సమాజంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేసే మూర్ఖులలో దుండగులలో మార్పు రావడంలేదంటే దేశంలో ప్రభుత్వాల పరిపాలన ఎలా వుందో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రజల్లో మార్పు రావాలంటే విద్యార్థులకు చిన్న వయసులోనే బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జీవిత చరిత్రను తెలియజేస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ పై దాడి చేస్తే ఎలాంటి శిక్షలు వుంటాయో తెలియజేసే విధంగా పాఠ్యాంశాలలో ముద్రించే విధంగా ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. రేవులపల్లిలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై ధ్వంసం చేసిన స్థలంలో ప్రభుత్వమే బాధ్యత తీసుకొని కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ఇలాంటి సంఘటనలు జిల్లాలో మరొకసారి జరుగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు పార్టీలకు అతీతంగా కుల సంఘాల నాయకులు పాల్గొని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు రైతుబంధు అధ్యక్షులు నర్సిములు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నరిగే యాదయ్య, అంబేద్కర్ సంఘము అధ్యక్షులు కృష్ణయ్య, బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి, హన్మగళ్ల బాలు, కూతునేపల్లి శేఖర్, పోలేపల్లి నర్సిములు, నాగరాజు, పెరుమాళ్ళ జంగయ్య, పొట్ట జంగయ్య, మల్లేపల్లి కృష్ణయ్య, ఆదిత్య, శ్రీను, కళ్లేపల్లి రవి, గుర్రంకాడి యాదగిరి, డి శేఖర్, పల్లె నర్సిములు, అల్లే తిరుపతయ్య, శ్రీను నాయక్, శ్రీను, నజీం, ధారా నాగరాజు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.